ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.11.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కుల సమాచార సేకరణ ఈ రోజు ప్రారంభమైంది.
2. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. గీత కార్మికులకు మరింత చేయూత నందించే విధంగా తమ ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలోనూ నీరా కేఫ్ లను ఏర్పాటు చేస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహ్ తెలిపారు.
4. నిర్మల్ జిల్లా మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటనలో బాధ్యులైన పలువురు సిబ్బందిని అధికారులు సస్పెండ్ చేశారు.

**CASTE SURVEY-LEAD & HYDERABAD:**

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా సామాజిక ,ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సమాచార సేకరణ ఈరోజు ప్రారంభం అయింది. రాష్ట్రంలోని కోటి 17 లక్షల పైగా కుటుంబాల సమచార సేకరణ కోసం 85 వేల మంది పైగా గణకులు , 19 వేల మంది వరకు సూపర్ వైజర్లు ఇందుకోసం శిక్షణ పొందారు. ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు గణకులు ఇళ్ళను గుర్తించి స్టిక్కర్లు వేస్తారు. అనంతరం ఈ నెల 9వ తేదీ నుంచి ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఒక్కరి సామాజిక ,ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని

సేకరిస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో వ్యాపించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను BC సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సర్వే కిట్లను ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ , సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పూర్తిగా సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సర్వే లో కుటుంబాలు, వ్యక్తుల సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచనున్నట్లు చెప్పారు.

(Soundbyte-Minister Ponnam-1)

రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో ఇప్పటికే 50 ఇళ్ల చొప్పున ప్రయోగాత్మకంగా సర్వే చేసి ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. కాగా , GHMC పరిధిలోని 29 లక్షల 85 వేల కుటుంబాల కోసం 19 వేల 722 మంది ఎన్యూమరేటర్లు నియమితులయ్యారు.

(MSL)

**<u>సర్వే గ్రేటర్ వరంగల్</u>**

గ్రేటర్ వరంగల్ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మేయర్ గుండు సుధారాణి , వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ' జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే కలిసి ప్రారంభించారు. బల్దియా పరిధిలో మొత్తం 2 లక్షల 90 వేల 969 గృహాలకు సంబంధించి రెండు దఫాల్లో సర్వే నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. సర్వేలో 16 వందల 74 మంది ఎన్యుమరేటర్లు, 168 మంది సూపర్ వైజర్లు పాల్గొంటారని తెలిపారు.

(వరంగల్ జిల్లా పీటీసీ)

**<u>సర్వే-కరీంనగర్</u>**

కరీంనగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కరింగ్ ప్రారంభించినట్లు కరీంనగర్ నగర పాలక సంస్థ డెప్యూటీ కమిషనర్ జి స్వరూప రాణి తెలిపారు. కరీంనగర్ లో మూడు రోజుల పాటు ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. అనంతరం సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే ప్రకారం ప్రతి కుటుంబం వివరాలు సేకరించి నమోదు చేస్తారని తెలిపారు.

(కరీంనగర్, పిటిసి)

**<u>గీత కార్మికులు-మంత్రులు దామోదర, సురేఖ</u>**

ప్రాచీనమైన కల్లు గీత వృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈరోజు సంగారెడ్డి కలెక్టరేట్లో గీత కార్మికులకు మంత్రలు కాటమయ్య భద్రత కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం గీత వృత్తిని కాపాడుకుంటూ , గీత కార్మికులకు మరింత భద్రత కల్పించే విధంగా కాటమయ్య కిట్లను అందజేస్తున్నదని తెలిపారు. కార్మికులకు మరింత ఉపాధి కల్పించే దిశగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ నీరా కేఫ్ లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ జిల్లాలోని 7 వేల 500 గీత కార్మికులకు త్వరలో కాటమయ్య కిట్లు అందజేస్తామన్నారు.

(పీటీసీ, సంగారెడ్డి)

**<u>మామునురు విమానాశ్రయం- కోమటి రెడ్డి</u>**

వరంగల్ జిల్లాలోని  ప్రతిపాదిత  మామునూర్ విమానాశ్రమం పై ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాత్కాలిక ఏర్పాట్లకన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విమానాశ్రయ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించిచారు. త్వరితగతిన భూసేకరణ పూర్తిచేసి మూడేండ్లలో

విమానాశ్రయ పనులు పూర్తి  చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి పదిహేను రోజులకోసారి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు.

(పీఎన్)

**<u>సంగారెడ్డి-ఆసుపత్రి</u>**

సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రసవా లు చేయడంలో రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందని ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ జి అనిల్ కుమార్     తెలిపారు.  సంగారెడ్డి ఆసుపత్రిలో అక్టోబర్ నెలలో 836 ప్రసవాలు జరగాయన్నారు. ఇందులో 377 ప్రసవాలు శస్త్ర చికిత్సలు కాగా ,  మిగతావి సాధారణ ప్రసవాలని వెల్లడించారు. ప్రభుత్వ వైద్య సేవలు మెరుగవడంతో  ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగిందని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

(SANGAREDDY, PTC )

**<u>పౌరసరఫరాల శాఖ కమిషనర్</u>**

ఈసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 143 మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ లోకి     వచ్చే అవకాశం ఉండగా అందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి  ,కమిషనర్ డిఎస్. చౌహాన్ తెలిపారు. నిన్న సాయంత్రం నల్లగొండ సమీపంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించిందన్నారు.

(పిటిసి, నల్లగొండ జిల్లా)

**<u>కామారెడ్డి-ధాన్యం</u>**

నిర్దిష్టమైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని  , కామారెడ్డి జిల్లా   అదనపు కలెక్టర్   వి.విక్టర్ రైతులకు సూచించారు.     కామారెడ్డి జిల్లా   రాజంపేట , లింగంపల్లి,  కామారెడ్డి మండలాల్లోని రాజంపేట  ,  కొండాపూర్,  గుండారం ధాన్యం కొనుగోలు

కేంద్రాలను ఈ రోజు పరిశీలించారు.      కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల్లో ఆయా రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ ఇన్చార్జి లను ఆదేశించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

**<u>నిర్మల్-ధాన్యం</u>**

నిర్మల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణా ఆదిత్య అధికారులను ఆదేశించారు. నిన్న సాయంత్రం నిర్మల్ జిల్లాలోని కొన్ని ధాన్యం కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినందనతో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని రకాల వసతులను కల్పించాలని పేర్కొన్నారు.

(పిటిసి, నిర్మల్ జిల్లా)

**<u>సిరిసిల్ల-కళా బృందాలు</u>**

పొగాకు వాడకం నివారణపై అవగాహణ కల్పిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా      ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లి , బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామాలలో కళా బృందాలు ఈరోజు కళ జాత ప్రదర్శనలు నిర్వహించాయి. డ్రగ్స్ , తంబాకు, మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని , పొగాకు వాడకంతో జీవితాలు పాడవుతాయని   జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళా బృందాల సభ్యులు ప్రజలకు వివరించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**<u>మంచిర్యాల, ఆసిఫాబాద్ -ప్రత్యేక అధికారి కృష్ణాదిత్య</u>**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల , కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి కృష్ణాదిత్య

అధికారులకు సూచించారు.. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో నిన్న సాయంత్రం మంచిర్యాల , కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు , అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

**<u>నిర్మల్- గురుకుల సస్పెన్షన్</u>**

నిర్మల్ జిల్లా మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో నిన్న ఉదయం ఓ విద్యార్థి మృతి చెందిన ఘటనలో బాధ్యులైన సిబ్బందిని సస్పెండ్ చేసినట్టు గురుకులాల సంయుక్త కార్యదర్శి తిరుపతి తెలిపారు. ప్రిన్సిపాల్ సంతోష్ , వాచ్ మెన్ అరుణ్ , నైట్ కేర్ టీచర్ రమేష్, స్టాఫ్ నర్స్ సుజాత, పీఈటీ పెంటన్నను విధుల నుంచి తొలగించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

(పిటిసి నిర్మల్ జిల్లా)

**<u>సిరిసిల్ల-సదరం</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో ఈనెల 20నుంచి 22 వరకు సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు మాత్రమే సంబంధిత వైద్య పత్రాలు , ఎక్స్-రే, ఫోన్ నంబర్లు వెంట తీసుకుని ఉదయం 10గంటలకు శిబిరానికి హాజరు కావాలని సూచించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**<u>సిరిసిల్ల-ఎస్పీ</u>**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ కేసులు నమోదు చేయాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అఖిల్ మహాజన్ సూచించారు. ఈ రోజు సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా

రికార్డులను పరిశీలించారు. పోలీస్ అధికారులు , విలేజ్ పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాలలో సందర్శించాలని సూచించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

**పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు**

కార్తీక మాసం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 10 ,17,24 తేదీల్లో సాయంత్రం 6 గంటలకు యాదగిరిగుట్ట బస్ స్టేషన్ నుంచి ఈ బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. ఈ నెల 13న తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు తెలిపారు. వివరాలు , బుకింగ్ కోసం 9885103165 , 7382835016 నెంబరును సంప్రదించాలని సూచించారు.

(పీటీసీ, యాదాద్రి భువనగిరి)